విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, జనవరి 2024

విరాళాలు ఇచ్చి ప్రజా పోరాటాలకు సహకరించండి-రామాంజనేయులు

విశాలాంధ్ర-డోన్ : విరివిరిగా సీపీఐ పార్టీకి విరాళముగా ఇచ్చి ప్రజా పోరాటాలకు బాసటగా నిలవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కె.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కె.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందన్నారు. పోరాటాన్ని పునికిపుచ్చుకొని అనేక కుట్ర కేసులు,నిర్బంధాలు, నిషేధాలను ఎదుర్కొని భారత స్వతంత్ర స్వగ్రామంలో అగ్రభావన నిలిచిందన్నారు. స్వాతంత్ర అనంతరం రాజభరణాల రద్దు, బ్యాంకులో జాతీయకరణ, భూ సంస్కారాల చట్టం అమలు కోసం పోరాడి సాధించిందని వెల్లడించారు. ప్రభుత్వరంగ పరిశ్రమల ఏర్పాటుకు పరిరక్షణకు అనేక విరోచిత పోరాటాలను నిర్వహించిందని, దేశ సర్వభౌమాధికారం, మత సంప్రదాయ, రాజ్యాంగం,ప్రజాస్వామ్యం,లౌకిక తత్వం పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. సీపీఐ దేశంలో కార్మిక రైతంగా యువజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు మహిళా సాధికారత కొరకు, వ్యవసాయ కూలీల ఉపాధిహామీ కొరకు,ఉద్యోగుల భద్రత కోసం నిరంతరం ప్రజాపోరాటలు చేస్తున్నదన్నారు.ఏపీకి ప్రత్యేక హెూదా, రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు,కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం జాతీయ ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణాలను తుంగలో తొక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వే జోన్ ప్రకటించి చేతులు దులుపుకుందని, రాష్ట్రంలోనే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ల్యాండ్, స్టాండ్, మైనింగ్, లిక్కర్ మాఫీల ద్వారా కోట్లాది రూపాయలను దోచుకుంటున్నదని విమర్శించారు. విద్యుత్ చార్జీలు,ఆర్టిసి బస్సు చార్జీలు,ఇంటి పన్ను, నీటి చెత్త పన్నులను పెంచి జనాలకు ముక్కు పిండి వసూలు చేస్తున్నరని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోనే 19 జిల్లాల్లో,477 మండలాల్లో కరువు ఉన్నపటికీ, కేవలం 103 మండలాలను మాత్రమే జగన్ సర్కార్ కరువు ప్రాంతాలుగా ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు.తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను వరద బాధితులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు.కరువు, తుఫాను బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ పోరాటం చేసినప్పటికీ ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్లుకూడా లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ సమరభేరి మోగిస్తున్నదని, రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు,కార్మికులు చేపట్టిన ఉద్యమాలకు సీపీఐ అండగా నిలిచిందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడే ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహెూద్యమాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీకి మీరు అండదండలందించాలని కోరారు. సిపిఐకి విరివిగా విరాళం ఇచ్చి ఆర్థికసాయం సహకారాలు అందించాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి.నారాయణ, భాష, రంగరత్నం, ప్రతాప్, పుల్లయ్య, సెమీమ్ బేగం, రాఘవేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జయహెూ బీసీ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -నంద్యాల : తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గ "జయహెూ బీసీ" కార్యక్రమం ఈ నెల 25న నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు పెద్దఎత్తున బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీపాలనలో బీసీలు అణచివేతకు గురయ్యారన్నారు. ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న బీసీనేతలపై వేలకొద్దీ అక్రమ కేసులు బనాయించి, ముప్పు తిప్పలు పెట్టి, అణచివేతకు గురైన బీసీలకు అండగా టీడీపీ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, బీసీల సంక్షేమంతో పాటు బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, మాజీ దూదేకుల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ డా.బాబన్, బీసీ నాయకులు, కౌన్సిలర్ జైనాబ్‌బీ, హుస్సేన్, జనసేన నాయకులు విశ్వ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గని కూలి మృతి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామ పరిధిలోని నాపరాతి గనిలో ప్రమాదవశాత్తు బండల మీద నుండి కిందపడి గనికూలి మెడగట్టు పుల్లయ్య (30) మృతి చెందినట్లు ఎస్సై రమేష్ రెడ్డి మంగళవారంతెలిపారు. కొలిమిగుండ్ల చెందిన పుల్లయ్య ఈనెల 22న బెలుం సమీపంలోని కనకాద్రి పల్లికి చెందిన ప్రసాద్ నాపరాతి గనిలో పనిచేస్తూ నిలబెట్టిన బండలమీద నుండి కిందికి దిగుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన పుల్లయ్యను కొలిమిగుండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. పుల్లయ్య భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీఎం సభకు వెళ్లిన పల్లె ఆర్టీసీ బస్సులు
ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు

విశాలాంధ్ర-బనగానపల్లె: అనంతపురం జిల్లా ఉరవకొండ సీఎం సభకు బనగానపల్లె ఆర్టీసీ బస్సులు వెళ్లడంతో ఆర్టీసీ బస్టాండ్లో వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయోధ్య రామ ప్రతిష్ఠ పూర్తి కావడం, సంక్రాంతి సెలవులు పూర్తి కావడంతో చాలామంది ప్రయాణికులు మంగళవారం తిరుగుప్రయాణాలు పెట్టుకుని ఆర్టీసీ బస్సులు నమ్ముకుని ఎంతో ఆశతో బస్టాండ్‌కు వచ్చి బస్సుల కోసం ఎదురుచూసారు. కానీ వారు రోజులా రెగ్యులర్‌గా వెళ్లే బస్సులు లేక ఎంతసేపటికి బస్సులు రాకపోవడంతో నిరాశ చెందారు. ఈ సందర్భంగా ప్రయాణికులు ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే...



విశాలాంధ్ర-డోన్ : రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని, రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరంసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం యూ.కొత్తపల్లెకు చెందిన వైసీపీ కార్యకర్తలు సుధాకర్, రామాంజనేయులు, చంద్ర, జనార్దన్, అర్జున్, భాష, నగూర్, రాజు, మనోహర్, ఎల్లారెడ్డి, రియాజ్, రమేష్, భాస్కర్, సునీల్, హరి, లోకేష్, బోయ కిట్టు తది తరులు టీడీపీలోకి చేరారు.

31న నంద్యాలలో పీసీసీ అధ్యక్షురాలు పర్యటన

విశాలాంధ్ర-నంద్యాల: రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి నంద్యాల పర్యటన సందర్భంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్, ఏఐసీసీ పార్లమెంట్ అబ్జర్వర్ బండి జక్కరయ్య నంద్యాల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల సుడిగాలి పర్యటనలు చేయనున్నట్లు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహ తెలిపారు. ఈ నెల 24న శ్రీశైలం, నందికొట్కూరు, 25న డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ, 26న నంద్యాల, పాణ్యం నియోజకవర్గాల్లో పర్యటించి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరూ తరలివచ్చి నియోజకవర్గ పర్యటనలను విజయవంతం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం చేయాలని లక్ష్మీనరసింహ పిలుపునిచ్చారు.

వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం -బీసీ

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : ప్రజా సంక్షేమ అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండలంలోని హనుమంతుగుండం, బి.ఉప్పలూరు, బి.తాడ పత్రిల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయబోయే ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఇతర పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఆయన తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విధానలతో రాష్ట్రంలోకి పరిశ్రమలు రావాలంటేనే వెనకడుగు వేస్తున్నాయన్నారు. దీంతో నిరుద్యోగ యువతకు ఉపాధి లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిపాలన చేతకాకపోవడంతోనే అభి వృద్ధి కుంటుపడిందని దీంతో నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పకీరరెడ్డి, మండలాధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, సురేష్, రంగమనాయుడు, ఇటీక్యాల శివారెడ్డి, జయలక్ష్మిరెడ్డి, ఎల్ఐసిబాలు, కోటపాడు శివరామిరెడ్డి,హనుమంత గుండం నాయకులు బంకు వెంకటేశ్వర్లు, రాజగోపాల్, వసీబ్, పెద్ది రాజు, లక్ష్మయ్య, ఉప్పులూరు నాయకులు శివయ్య, పెద్దిరాజు,రామ్మోహన్, రామయ్య, జనసేన నాయకులు హాజీవలి,రాఘవేంద్రలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -డోన్ రూరల్: గ్రామీణ వైద్యుల మహాసభలను విజయవంతం చేయాలని ఆర్ఎంపిడబ్ల్యూఏ నాయకులు గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తి, మండల ప్రెసిడెంట్ కొచ్చేరువు వెంకటేశ్వర్లు, భాష తెలిపారు. ఈ సందర్భంగా వారు మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నగరంలోని కామినేని హాస్పిటల్ రోడ్ అనుముల గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభనందు క్యాన్సర్ పై అవగాహన సదస్సు, గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వంకు తెలియజేయుటకు వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. కావున మండలంలోని గ్రామీణ వైద్యులంతా ఈ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలనివారు కోరారు. కార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూ నాయకులు,బాలసుబ్బయ్య, కేహెచ్ భాష, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

నంద్యాలలో నేరాల నియంత్రణలో పోలీసు..ప్రభుత్వం విఫలం
నంద్యాల అభివృద్ధిపై చర్చకు సిద్ధం - మాజీ ఎమ్మెల్యే భూమా

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల పట్టణంలో నేరాల నియంత్రణలో పోలీస్ అధికారులు విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. భూమా కార్యాలయం స్మృతివనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భూమా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాలలో హత్యలు, మానభంగాలు, అనుమానస్పద మృతులు జరుగుతున్నా అసలైన నిందితులను పట్టుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని, పాండురంగాపుర శిల్పా వెంచర్‌లో మైనర్ బాలిక అనుమానాస్పదంగా మృతిచెందినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఎమ్మెల్యే శిల్పా, అధికారులు స్పందించాలన్నారు. వెంచర్లో బాలికను రేప్‌చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించారని ప్రచార మాధ్యమాల్లో వచ్చినా పోలీసులు సరైన సమాధానం చెప్పలేకపోవడాన్ని ఆయన తప్పు బట్టారు. ఎందుకు అధికారపార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తు తున్నారని ఆయననిలదీశారు. బాధిత కుటంబానికి శిల్పా కుటుంబం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా నంద్యాల అభివృద్ధిపై బహిరంగచర్చకు సిద్ధమా అని ఎన్నోసార్లు చెప్పినా స్పందించని శిల్పా నేడు ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధికి ఛాలెంజ్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున బహిరంగ చర్చకు సిద్ధమని,ప్లేస్ ఎక్కడో,ఎప్పుడో చెపితే సిద్ధమని భూమా సవాల్ విసిరారు. ఈ సమావేశంలోటీడీపీ ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, మైనారిటీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాబా, కౌన్సిలర్ నాగార్జున,టీడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దికెర కైలాష్,అడ్వకేట్ నరేంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా నిధులు జమ

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలోని వైఎస్సార్ ఆసరా 4వ విడత పథకం కింద డీఆర్డీఏ మెప్మా పరిధిలోని 26,012 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,53,077 మహిళా లబ్ధిదారులకు రూ.167.41 కోట్లు జమ చేశామని ఉమ్మడి జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత నగదు జమ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్క చెల్లెమ్మల ఖాతాల్లో రూ.6,394.83 కోట్ల ఆర్థిక సాయాన్ని మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తున్న ప్రత్యక్షప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్‌పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ప్రభుత్వ మైనారిటీ సంక్షేమాభివృద్ధి సలహాదారుడు హబీబుల్లా, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, ఏపీఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రాష్ట్ర బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డీఆర్డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, పొదుపు సంఘాల మహిళా సభ్యులు తదితరులు వీక్షించారు.ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా 4వ విడత పథకం క్రింద జిల్లాలోని డిఆర్డిఎ, మెప్మా పరిధిలోని 26,012 స్వయం సహాయక సంఘాలకు రూ.167.41 కోట్లు జమ చేశామన్నారు. నంద్యాలలో 2001 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 13.95 కోట్లు అలాగే జిల్లా వ్యాప్తంగా మొత్తం 21,017సంఘాలకుచెందిన 2,09,707 మంది మహిళా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.136.61 కోట్లు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.

వాహనదారులు భద్రతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర-నంద్యాల : వాహన దారులు భద్రతాప్రమాణాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్‌బెల్ట్ ధరించాలని ఆర్టీవో శివారెడ్డి పేర్కొన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖాధికారి శివారెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడవకూడదని, వాహనము నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడకూడదని, అలా చేయటం వల్ల జరిగే ప్రమాదాలు, వాటివల్ల కుటుంబానికి జరిగే నష్టాల గురించి, కుటుంబాన్ని పోషించే వ్యక్తి చనిపోతే దానివల్ల వారి కుటుంబ సభ్యులు పడే వేదన గురించి ఒకసారి ఆలోచించాలని కోరారు. ఈకార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీకాంత్, రవిశంకర్ నాయక్, జిటి నాయుడు, సుబ్బయ్య, కార్యాలయ ఏవో గురుమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

కులగణన సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర- రుద్రవరం : మండలంలో జరుగుతున్న కులగణన సర్వే వంద శాతం పూర్తి చేయాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆలమూరు,నరసాపురం,రుద్రవరం,చిన్న కంబలూరు గ్రామాలలో జరుగుతున్న కులగనన సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన సచివాలయాలకు చెందిన కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు.

ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణంలో జరగనున్న స్థానికుల ఆత్మ గౌరవ యాత్ర విజయవంతం చేయాలని నంద్యాల జెడ్పిటిసి గోపవరం కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాలలో స్థానిక ఇంద్రప్రస్థ హెూటల్‌లో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికేతరులు పెడుతున్న ఇబ్బందులపై ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల ఆత్మగౌరవం ఇబ్బంది కల్గించడంతో వచ్చిన స్ఫూర్తితో స్థానిక ఆత్మ గౌరవ యాత్రను చేపట్టామన్నారు. ఆంజనేయస్వామి ఆలయం నుంచి గాంధీ చౌక్, ఆత్మకూరు బస్టాండ్, శ్రీనివాస నగర్, సంజీవ నగర్ గేటు మీదుగా యాత్ర సాగుతుందన్నారు.

రోడ్డును నిర్మించి.. ప్రజల ప్రాణాలు కాపాడండి

విశాలాంధ్ర- మిడుతూరు: జలకనూరు- గని గ్రామాల మధ్యలో నున్న తారు రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్చార్జి లింగాల స్వాములు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం జలకనూరు-గని గ్రామాల మధ్య ఉన్న రోడ్డును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ మిడుతూరు మండలంలోని జలకనూరు-గని గ్రామాల మీదుగా నందికొట్కూరు నుండి మంచాలకట్ట, గని, బ్రాహ్మణపల్లె, శకునాల గ్రామాలకు వందల సంఖ్యలో ద్విచక్రవాహనాలు టిప్పర్లు తిరుగుతుంటాయని అయితే రోడ్డు మోకాళ్ళ లోతు గుత్తులు పడి ప్రయాణికులకు తీవ్రఇబ్బందులతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వంచూసి చూడనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇది సరైన పద్ధతి కాదని రాష్ట్రంలో ఒక గుంత లేకుండా చేస్తానని చెప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డి వాగ్దానం ఎటు పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. తొందరలో రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడకపోతే జలకనూరు ,గని ,మంచాలకట్ట గ్రామ ప్రజలను ఏకం చేసి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

వైయస్సార్ ఆసరా పథకం పొదుపు మహిళలకు ఒక వరం-ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : వైయస్సార్ ఆసరా పథకం పొదుపు మహిళలకు ఒక వరమని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ మహిళ సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం నాలుగేళ్లలో రూ.2.66 లక్షల కోట్లను నేరుగా మహిళల ఖాతాలో వేసామన్నారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పొదుపు మహిళలకు రూ.31.50 కోట్ల వడ్డీని మాఫీ చేయడం జరిగిందన్నారు. పొదుపు మహిళలకు అన్నగా ముఖ్యమంత్రి అండగా ఉంటారన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలను చెబుతున్నారన్నారు. చంద్రబాబు ప్రతి వర్గాన్ని మోసం చేశారని గంగుల ఆరోపించారు. లోకేష్ రెడ్‌బుక్‌పేరుతో అధికారులను బెదిరిస్తున్నారన్నారు. నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, ప్రజలు ఎవరి పని వాళ్లు ప్రశాంతంగా చేసుకుంటున్నారని, ఇబ్బందులకు గురి చేసే వారిని మీరు దూరం పెట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో మంచి మనసుతో నన్ను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గంగుల ప్రజలను కోరారు. రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఏప్రభుత్వం మంచి చేసిందో మీరే ఆలోచించాలని ఆయన ప్రజలను కోరారు.ప్రజలందరికీ మంచి చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా గంగుల బ్రిజేంద్రారెడ్డిని ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల విజయడైరీ చైర్మన్ ఎస్విజగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ ఖాన్, కమిషనర్ రమేష్ బాబు, వైసీపీ నాయకులు గోపవరం నరసింహారెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్‌గౌడ్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, గ్రామ ఐక్యసంఘం నాయకురాలు నాగేశ్వరమ్మ, కౌన్సిలర్ వరాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - చాగలమర్రి : రైతులు తాము సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని ముత్యాలపాడు, శెట్టివీడు, పెద్దబోధనం రైతు భరోసా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రబీ పంట కాలానికి సంబంధించి ఈపంట నమోదు మరియు ఈకెవైసి ప్రక్రియను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంకను రైతులు ఎవరైన ఈపంట నమోదు చేయించుకోని వారు నెలాఖరులోపు చేయించు కోవాలన్నారు. జొన్న కొనుగోలు, పంటల భీమా ఇతర ప్రతి పథకానికి ఈ పంట నమోదు ప్రక్రియ అవసరమని తెలిపారు. మద్దతు ధరతో జొన్న కొనుగోలుకు సంబంధించి రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏడి రామ్మోహన్ రెడ్డి,ఏఓ రంగనేతాజి,గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యందు జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలంపియాడ్ లెవెల్ టు పరీక్షలో 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణతలు అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ దీప మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చక్కని క్రమశిక్షణ ప్రణాళికను కలిగి ఉంటే విజయాలు సాధించగలరన్నారు. ఉత్తీర్ణులు అయినటువంటి విద్యార్థులు షేక్ సమీరా నూర్, ఎబినైజర్ పాల్, కార్తికేయలకు నగదు బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ఐ కోటయ్య చౌదరి, విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఏవో గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరులో వ్యవసాయ సాంకేతిక యజమాన సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో మినుము పంటపై డ్రోన్ వాడకంపై, వివిధ పంటలలో నానో యూరియ వాడకంపై ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈడ్రోన్ వాడడంతో సమయం,ఖర్చు ఆదావుతుందన్నారు. మొక్కజొన్న వరి, పత్తి, కంది, వివిధ పంటల్లో పిచికారి చేసుకోవడానికి అనువుగా ఉంటుందని వెల్లడించారు. నానో యూరియా వాడకంపై ప్రదర్శనా క్షేత్రాలు చేపట్టారు. కార్యక్రమంలో ఏటీఎం ఏ బిటిఎం ఆర్.చక్రవర్తి నాయక్, ఆత్మకూరు అర్బన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషా, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి రవిగౌడ్, శంకర్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రం గాడిన పడాలంటే టీడీపీ గెలవాలి

విశాలాంధ్ర-రుద్రవరం: ధనాపేక్ష, అక్రమాలు, అనీతి పాలనతో రాష్ట్రం అతలాకుతలం అవుతుందని ఆంధ్ర రాష్ట్రం వీటి నుండి గాడిన పడాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలవాల్సిన సమయం ఆసన్నమైందని ఆపార్టీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లావత్తులలో బాబు సూరిటి -భవిష్యత్తుకు గ్యారెంటీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి తిరిగి పార్టీ ప్రజలకు చేపట్టబోయే కార్యక్రమాల కరపత్రాలు అందించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు జరుగుతున్న వైసీపీ ప్రభుత్వ అరాచక అన్యాయాల అవినీతి పాలనతో ప్రజలు విసుకు చెందారని త్వరలో జరగబోయే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచు చంద్రమోహన్, నాయకుడు ఎర్రం ప్రతాపరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఢిల్లీ గణతంత్ర వేడుకలకు గిరిజన విద్యార్థినికి ఆహ్వానం

విశాలాంధ్ర-పాణ్యం : న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు హాజరయ్యేందుకు గిరిజన విద్యార్థినికి ఆహ్వానం అందింది.మండల పరిధిలోని నెరవాడమెట్ట వద్ద ఉన్న గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాధికాబాయి రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ మేరి సలోమి తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రీమెట్రిక్స్ స్కాలర్‌షిప్ బెనిఫిస్సరీస్ ఫర్ విత్నేసింగ్ ద్వారా స్పెషల్ గెస్ట్‌గా ట్రైబల్ వెల్ఫేర్ నుంచి ఈ విద్యార్థి ఎంపికయ్యారన్నారు.పాఠశాల ఉపాధ్యాయినీలు అభినందించారు.

రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: రక్తదానం చేయండి- ప్రాణదాతలు కండని మున్సిపల్ చైర్మన్ ఆసియా, డీఎస్పీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలో భారత రాజ్యాంగాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జనసేన యువనాయకులు అరుణ్‌కుమార్, శ్రీరాములు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీఐ నాగభూషణం, ఎస్సై కృష్ణమూర్తి, డా.రాయుడు, వైసీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, శీలం శేషు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పల్లెలో విద్యుత్తుకు అంతరాయం

విశాలాంధ్ర- బనగానపల్లె: నియోజక వర్గ కేంద్రమైన బనగానపల్లెలో బుధవారం (నేడు) పట్టణంలో పలుచోట్ల విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు టౌన్ విద్యుత్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని రోడ్డు వెడల్పు కార్యక్రమం జరుగుతున్న దృశ్య రోడ్డుకు అనుకొని విద్యుత్తు స్తంభాలు ఉండడంతో వాటిని తొలగించి మరొకచోట స్తంభాలు అమర్చాల్సి ఉందని అందువల్ల కొండపేట, ఎల్ఐసి ఆఫీస్, బీసీ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, పెండేకంటి నగర్ తదితర కాలనీలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వ్యవసాయ సిబ్బంది రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని బత్తులూరు, కోటకందుకూరు రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రబీ పంట కాలానికి సంబంధించి ఈపంట నమోదు మరియు ఈ కె.వై.సి ప్రక్రియను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరైన ఈ పంట నమోదు చేయించుకోని వారు ఈనెలాఖరు లోపు చేయించుకోవాలన్నారు. ప్రతి పంటను నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీఏ రామ్మోహన్‌రెడ్డి, ఏవో కిషోర్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం అందజేత

విశాలాంధ్ర -బనగానపల్లె : మండల పరిధిలోని నందవరంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయాభివృద్ధికి నంద్యాలలోని మూలసాగరం వాసులు మేడం పెద్ద వెంగళ రెడ్డి రూ.50వేల నగదును ఆలయ కార్య నిర్వహణాధికారి రామానుజన్‌కు అందించారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ అర్చకులు అమ్మవారి కుంకుమార్చన, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, జనవరి 2024

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సిఆర్ భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.మంగళవారం ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత వహించగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డిలు ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేశారు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ నేతాజీ సుబాష్ చంద్రబోసు దేశస్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. సుబాష్ చంద్రబోసు లాంటి మహనీయుల ఆశయాల కోసం యువత సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాల పైన మతం పేరుతో జరుగుతున్న దాడుల పైన ఉద్యమించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్

జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములు ,నగర అధ్యక్షులు బాబయ్య , నగర నాయకులు చంటి, సురేంద్ర , వీరయ్య , రాజశేఖర్, సీపీఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి మహేష్, శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాపిర్ భాషా , నగర నాయకులు విష్ణు సిద్ధార్ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు బరిలో ఉపాధ్యాయ ఉద్యమనేత

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాల్లో ప్రతిష్టాత్మకమైన కోడుమూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో వామపక్ష ఉపాధ్యాయ ఉద్యమ నేత హెచ్ తిమ్మన్న పోటీలో నిలిచే అవకాశం ఉంది. ఎస్సీ నియోజకవర్గమైన కోడుమూరులో ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబును కాదని స్థానికేతరుడైన వైసీపీ డాక్టర్ ఆదిమూలపు సతీష్‌కు కేటాయించారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబుతోపాటు ,మాజీ ఎమ్మెల్యేలు మురళీకృష్ణలు స్థానికేతరుడైన సతీష్‌కు సీటు ఎలా కేటాయిస్తారని ప్రశ్నిస్తున్నారు. వైసీపీ సతీష్‌కు ఇన్‌చార్జిగా ప్రకటించగా , టీడీపీలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ ఆకే పోగు వెంకటస్వామికి మద్దతు తెలియచేస్తుంగా , మరో టీడీపీ సీనియర్ నేత విష్ణువర్థనరెడ్డి మాత్రం అడ్వకేట్ బొగ్గుల దస్తగిరి అభ్యర్థిని రంగంలోకి దించాలని ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. టీడీపీ మాత్రం నియోజకరవర్గం ఇన్‌చార్జిగా అకేపోగు ప్రబాకర్‌ను గతంతోనే ప్రకటించి ఉంది. ఏది ఏమైనా టీడీపీ అభ్యర్థి ఎవరు అనేది మాత్రం కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిళను నియమించడంతో కాంగ్రెస్‌పార్టీ నుండి అభ్యర్థి రంగంలోకి దిగే అవకాశాలు లేకపోలేదు. ఉపాధ్యాయ ఉద్యమ నేత మాత్రం లౌకక వాదిగా మతతత్వ బీజేపీకి వ్యతిరేఖంగా పోటీ చేయాలని అందుకు ఇండియా కూటమి మద్దతుగా ఉన్న సీపీఐ పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయిస్తే సీపీఐ అదిష్టానం అంగీకరిస్తే తాను బరిలో ఉంటానంటున్నారు. టీడీపీలోని కొందరు నాయకులు కూడా తిమ్మన్నతో చర్చలు జరిగినట్లు తెలుస్తుంది. ఉపాధ్యాయ , విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేస్తూ, ఇటు విద్యార్థులతో , అటు ఉపాధ్యాయులతో మంచి సన్నిహిత సంబంధాలు కలిగిన ఎస్టీయూ రాష్ట్ర నేతగా గుర్తింపు పొందిన తిమ్మన్న రాబోయో ఎన్నికలలో బరిలో నిలిస్తే నియోజకవర్గంలో రసతవత్తరమైన పోరు జరిగే అవకాశాలు ఉన్నాయి.

ప్రేమ వివాహాల అడ్డాగా...... ఉలిందకొండ

- ▶▶▶ నిత్యం వెళ్ళిపోతున్న ప్రేమ జంటలు
- ▶▶ పోలీసులను ఆశ్రయిస్తున్న బాధిత కుటుంబాలు
- ▶▶ ప్రేమికుల ఆచూకీ కోసం తలలు పట్టుకుంటున్న పోలీసులు

విశాలాంధ్ర -కల్లూరు: మండలంలోని ఉలిందకొండ గ్రామం ప్రేమ వివాహాలకు అడ్డగా మారిందని గ్రామంలోని పెద్దలు చర్చించు కుంటున్నారు. ఉలిందకొండ గ్రామంలో ప్రేమ జంటలు నిత్యం గ్రామాన్ని వదిలి వెళుతుండడంతో బాధిత కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించి వారి ఆచూకీ తెలపాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇస్తూ నిత్యం పోలీసులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. గత పది నెలల నుండి ఉలిందకొండ గ్రామంలో అనేకమంది యువత ప్రేమ మైకంలో ఉండిపోయి గ్రామాల సైతం వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రేమ పెళ్లిళ్లు చేసుకుంటున్న సంఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నట్లు గ్రామాల్లోని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు దాదాపు 12 జంటలు వెళ్లిపోగా వారి జాడలను తెలుసుకొని ట్రై చేసి పట్టుకొని ఇరు కుటుంబీకులకు చెందిన వారిని ఎవరి పిల్లలను వారికి అప్పగించి గ్రామ పెద్దల సమక్షంలో సమస్యల పరిష్కరించు కోవాలని సలహాలు సూచనలు ఇచ్చి సామరస్యంగా యువకుల కోరిక నిమిత్తం వారికి వివాహాలు చేయాలని పిల్లల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుల సైతం రిటన్ తీసుకొని పిల్లలకు వివాహాలు జరిపించిన సంఘటనలు మరువకముందే మంగళవారం ఓ అగ్రవర్ణ కులానికి చెందిన టైలరింగ్ శిక్షణ తీసుకుంటున్న మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన బాబా క్రషర్ కంకర మిషన్‌లో జెసిపి డ్రైవర్‌గా పనిచేస్తున్న దళిత యువకుడు తీసుకెళ్లినట్లు వారి తల్లిదండ్రులు లబోదిబోమంటూ ఉలిందకొండ పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఇలా ఉలిందకొండ గ్రామంలో నిత్యం ప్రేమ వివాహాలు చోటు చేసుకోవడంతో పిల్లల తల్లిదండ్రులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని పిల్లలను కళ్ళల్లో వత్తులేసుకుని కాపాడుకోవాల్సిన పరిస్థితులు నెల కొంటున్నాయని గ్రామంలోని ప్రజలు తెలుపుతున్నారు. కొంతమంది కుటుంబాలు వారి పిల్లల ప్రవర్తనలు సరిగా ఉండటం లేదంటూ గ్రామాల సైతం వదిలి వెళ్లి ఇతర ప్రాంతాల్లో జీవిస్తున్నట్లు ఆయా కుటుంబాల్లోని కొంతమంది ప్రజలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఉలిందకొండలో యువకులు ప్రేమ పెళ్లిళ్లపై మక్కువ చూపుతూ పెద్దల సైతం ఎదిరించి కులాంతర ప్రేమ వివాహాలు చేసుకొని ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలుస్తుంది.

డాక్టర్ శాంతి విధులకు హాజరు కావడం లేదు

విశాలాంధ్ర-కర్నూలు : ఆలూరు నియోజక వర్గం మొలగవెళ్ళి గ్రామ పిహెచ్‌సీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శాంతి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని ఆమెపై చర్యలు తీసుకోవాని సస్పెండ్ చేయాలని సీపీఐ, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం, గ్రామప్రజలు డిమాండ్ చేశారు. డాక్టర్ శాంతి విధులకు గైరుహాజరైతుండటంతో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈనెల 8న జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో మంగళవారం డిప్యూటి డిఎంఅండ్ హెచ్‌ఓ సత్యవతి పిహెచ్‌సీలో విచారణ చేశారు.ఈసందర్భంగా గ్రామస్తులు డాక్టర్ శాంతిని సస్పెండ్ చేయాలని, ఆమె ఇక్కడ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ సత్యవతి దృష్టికి తీసుకు వచ్చారు. ఆమె విచారణ చేసి విషయం డిఅండ్ హెచ్‌ఓ దృష్టికి తీసుకుపోతానని తెలిపారు.ఈ విచారణకు హాజరైన వారిలో సీపీఐ నాయకులు భూపేష్, రైతు సంఘం నాయకులు చంద్రకాంత్‌రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులురంగన్న, సీపీఐ నాయకులు రామాంజనేయులు, గ్రామస్తులు సోమన్న , రంగన్న తదితరులు విచారణలో పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు

విశాలాంధ్ర-సి.బెళగల్ : రైతులు సేంద్రీయ పద్ధతితో వ్యవసాయం చేస్తే అధిక దిగబడులు పొందవచ్చును అని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో జి ఏ పి వరి పొలంబడి కార్యక్రమం నిర్వహించి ఈ కార్యక్రమంలో 14 వారాలపాటు కొండాపురం లోని 50 మంది రైతులు సోదరులు దగ్గర పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి ఈ పొలంబడి కార్యక్రమం వరి పంట నందు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించి అధిక దిగుబడి సాధించిన రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా కొండాపురం గ్రామంలోని మధుసూదన్ రెడ్డి, నారాయణరెడ్డి, గోవిందరెడ్డి, నరసింహారెడ్డి మరియు గుండ్రేవుల గ్రామం నందు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ పొలంబడి కార్యక్రమంలో గొల్ల రంగన్న, జయరాముడు, ఆనందం, దర్గన్న, వెంకట్ రాముడు తదితర రైతులు వరి పొలంబడి కార్యక్రమం ద్వారా సూచనలు పొంది వరి పండించి బియ్యాన్ని 5600 రూపాయలకు అమ్ముతుండగా ఈ గ్యాప్ పొలంబడినందు నిర్వహించిన

వాటికి 6900 కర్నూలు మార్కెట్ నందు కొనుగోలు చేస్తున్నారని దీనికి ల్యాబ్ వారి ద్వారా ధ్రువీకరణ పత్రం సర్టిఫికెట్ కూడా పొందడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తో పాటు వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్ల చదువు దేశానికే వెలుగు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ఆడపిల్లకు చదువు చెప్పించడం ద్వారా ఇంటితోపాటు దేశానికే వెలుగు ఇస్తుందని లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ చెప్పారు. మంగళవారం ఈ నెల 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు

మెల్విన్ జోన్స్ ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ,లక్ష్మీ ఎడ్యుకేషన్ సొసైటీలు సంయుక్తంగా మంగళవారం నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో బాలికల హక్కులు- చట్టాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం,వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా రాయపాటి మాట్లాడుతూ బాలికలకు రక్షణ, విద్య ,ఆరోగ్యాన్ని కల్పించి స్వేచ్ఛగా ఎదగనిచ్చే బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు.బాలురు బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. బాలికా శిశువుల భ్రూణహత్యలను నియంత్రించడం, బాల్య వివాహాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. బాలికలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందించే పథకాలపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు .బాలికల హక్కులను సూచించే కరపత్రాలను ఆయన విడుదల చేశారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ అధ్యక్షురాలు లయన్ రాయపాటి నాగలక్ష్మి, లయన్స్ క్లబ్ సభ్యులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.80లక్షల నిధులతో సీసీరోడ్లుకు భూమి పూజ

విశాలాంధ్ర -గోనెగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80లక్షల నిధులతో సీసీ రోడ్లుకు మాజీ కోఆప్షన్ సభ్యులు బందేనావాజ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌లు భూమి పూజనిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ కే బందేనావాజ్ మాట్లాడుతూ సీసీ రోడ్లు మక్కా మసీదు నుండి శ్రీరామ కాలనీ వరకు, ధనబండ మసీదు నుండి కులుమాల రోడ్డు వరకు, మాజీ మండల కన్వీనర్ గోవిందు ఏరియా లో సీ సీ రోడ్డు కు భూమి పూజ శంకుస్థాపనలు చేశారు.జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి, నీటి సమస్యలు పరిష్కరించడం తో ముందు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం



విశాలాంధ్ర- కోసిగి : సీఎం జగనన్న పాలనలోని వాలంటీర్ల వ్యవస్థ దేశానికి ఆదర్శమని మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పల్లెపాడులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు. సచివాలయం నందు ఎంపీడవో రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో మండల ఇంచార్జీ మురళీ మోహన్‌రెడ్డితో కలిసి రెండోరోజు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సియం జగనన్న నవరత్నాల పథకాల అమలు తీరును ప్రతిగడపలో అడిగి తెలుసుకుంటూ, సచివాలయం ను సందర్శించారు. ఎంపీపీ ఈరన్న,బెట్టనగౌడ్, ఐరనగల్లు శ్రీనివాసరెడ్డి, బసిరెడ్డి, లంకారెడ్డి, నర్సయ్య, తిమ్మారెడ్డి, కృష్ణరెడ్డి, లక్ష్మన్న, నరసింహులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర -పత్తికొండ: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది మైరాముడులు డిమాండ్ చేశారు. మంగళవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక 4 స్తంభాల మండపం దగ్గర సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రోద్యమంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర మరువలేనిదన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని గోపాల్‌ప్లాజా ఫంక్షన్ హాల్ ఎదురుగా బైపాస్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవో సతీష్‌కు వినతిపత్రం సమర్పించారు.స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రామ్‌కుమార్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. రంగస్వామి, న్యాయవాదులు నెట్టేకల్, రవికుమార్, హరికృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల విజయం ప్రతి ఒక్కరిది

విశాలాంధ్ర -కోసిగి: అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 12నుండి నిరవధిక సమ్మె ప్రారంభించి 42 రోజులుగా నిరంతరంగా పోరాడి చారిత్రాత్మక విజయం సాధించారని సిపిఐ మండల కార్యదర్శి. గోపాల్ , సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి, సిఐటియు మండల కార్యదర్శి రాముడులు పేర్కొన్నారు.ఈ విజయం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరిదన్నారు. మంగళవారం రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన అభినంద సభలో వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని అంగన్వాడి ఉద్యోగులు చాలా పట్టుదలతో పోరాటం నడిపారని , వీరి పోరాటానికి మండలంలోని అన్ని వర్గాల ప్రజల నుండి కార్మిక సంఘాల నుండి ప్రజాసంఘాల నుండి పరోక్షంగా ప్రతిపక్ష పార్టీలు (టిడిపి) వామపక్ష పార్టీలు (సిపిఐ , సిపిఎం)నుండి ముఖ్యంగా పత్రిక విలేకరుల నుండి పోలీస్ అధికారుల సచివాలయ అధికారులు నుండి వీఆర్ఏ , ఆశా వర్కర్ ఎంఆర్పిఎస్ , రైతు సంఘాలు , వ్యవసాయ కార్మిక సంఘాలు , కెవిపిఎస్ సంఘాలు నుండి సంపూర్ణ సహకారం అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరగా పరిష్కరించేలా కృషి చేయాలన్నారు.వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాణాసంచ పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు హెబ్సిబారాణి , లుసమ్మ , వరలక్ష్మి , ఏ పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు రాజమౌళి , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర , మండలంలోని అంగన్వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి- ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నూత. జాతీయ విద్యావిధానం రద్దుచేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితిపిలుపులో భాగంగా కర్నూలు నగరంలోని పాఠశాల కళాశాలలో విద్యా వేత్తలతో సంతకాల సేకరణ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయు జిల్లా అనబుల్ ప్రెసిడెంట్ డి. సుదీర్‌లు హాజరై సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. సోమన్న, ఎస్‌యస్.షాబీర్ భాష, నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో భారత విద్యార్థులమైన మనం సంక్షోభంలో చిక్కుకున్నాం. జాతీయ విద్యా విధానం 2020 అందరికీ అందుబాటులో ఉన్న విద్యను అందించడానికి బదులుగా ప్రతి స్థాయిలో అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులను విద్యా వ్యవస్థ నుండి మినహాయించబడే విధంగా ఇది రూపొందించబడిందన్నారు. ఎన్ఈపీ 2020 సమాజంలోని ఉన్నత తరగతి వర్గాల చేతుల్లో జ్ఞానం యొక్క శక్తిని కేంద్రీకరించడానికి ప్రయత్నిస్తుందన్నారు.

నూతన జాతీయ విద్యావిధానం రద్దు.. విద్యను రాష్ట్ర జాబితాలో చేర్చాలి సీయూఈటీ మరియు ఎన్ఈఈటీ రద్దు చేయాలి. అన్ని విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు జరపాలి.అన్ని విద్యాలయాల్లో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ, యువతకు ఉపాధి కల్పించేందుకు పార్లమెంటు తప్పనిసరిగా బీఎన్ఈజీవి "భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం"ని అమలు చేయాలని, క్రీడా విద్యార్థులకు బహిరంగంగా అందుబాటులో ఉండే ప్లేగ్రౌండ్‌లు, కోచ్‌లు, పరికరాలు మరియు క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి.ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి.రాష్ట్రంలో పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని పై డిమాండ్ల తో సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మీ సమస్యలను సభ దృష్టికి తీసుకొని రావాలి

విశాలాంధ్ర -పెద్దకడబూరు : ప్రజాప్రతినిధులు మీ మీ గ్రామాల సమస్యలను సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకొని రావాలని ఎంపీపీ శ్రీవిద్య కోరారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీ విద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన బసలదొడ్డి ఎంపీటీసీ అంజినయ్య మృతిచెందడంతో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ శ్రీ విద్య మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యేటట్లు చూడాలని ఎంపీడీఓ ప్రభాకర్‌ను ఆదేశించారు. సర్పంచులు గానీ, ఎంపీటీసీలు గానీ తమ గ్రామానికి చెందిన సమస్యలను సభ దృష్టికి తెస్తేనే పరిష్కారం అవుతాయని సూచించారు. సమావేశానికి సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. మండలంలో 70 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు స్మార్ట్ టీవీలను పంపిణీ చేసినట్లు, విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రాథమిక పాఠ శాలలకు కూడా స్మార్ట్‌టీవీల ద్వారా విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని మండల విద్యాధికారి రామ్మూర్తి సభ దృష్టికి తెచ్చారు. మండలంలో 492 పశువులకు పాడి రైతులు పశువుల భీమా చేయించుకోవడం జరిగిందని పశు వైద్యాధికారి సభ దృష్టికి తెచ్చారు. పశుకిసాన్ క్రెడిట్‌కార్డు కింద రైతులకు రుణాలు అందజేస్తామని తెలిపారు. సభ మధ్యలో కల్పించుకున్న మాజీఎంపీపీ, హనుమాపురం ఎంపీటీసీ సభ్యులు శశిరేఖ ప్రజాప్రతినిధులు మాత్రమే సమావేశానికి రావాలని, ఇతరులను సభలోకి అనుమతించరాదన్నారు.చిన్నతుంబలంలో తాగునీటి పైపులైన్లను పగులగొట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ ముత్తమ్మ సభ దృష్టికి తెచ్చారు. మండలంలో 431 గృహాలు పూర్తయినట్లు వీటి నిర్మాణం కోసం రూ.8.64 కోట్లనుఖర్చు చెయ్యడం జరిగిందని, మరో 709 గృహాల నిర్మాణం కోసం నివేదికలు పంపడంజరిగిందని హౌసింగ్‌ఏఈ వేణుగోపాల్ తెలిపారు.మార్చి మొదటి వారంలో తాగునీటి కోసం ఎల్ఎల్‌సి కాలువకు నీరు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ జేఈ రంగస్వామి సభకు తెలిపారు.సమావేశంలో ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు



విశాలాంధ్ర - ఆదోని : జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గత మాసంలో జరిగిన రోడ్ సేఫ్టీ సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలలో బాగంగా ఆదోనిలో పంజరపోలు గోశాల సమీపంలో వున్న రోడ్డు మలుపు దగ్గర , నెట్టకల్ క్రాస్‌రోడ్ దగ్గర తీసుకోవలసిన జాగ్రత్తలు స్పీడ్ బ్రేకర్లు, రోడ్డుపై రంగులు సూచనలపై అరా తీశారు. పెండింగ్లో ఉన్న వాటిని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేయాలని, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. వాహనదారులు భద్రత కోసం ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే చోటను బ్లాక్ స్పాట్ గా గుర్తించి నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ రహదారి మహోత్సవాలు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

రైలు కింద పడి వ్యక్తి బలవన్మరణం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : పట్టణంలోని ఇంద్రనగర్‌కి చెందిన మాదిగ రాముడు(50)అను వ్యక్తి మంగళవారం రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ఆర్పి ఎస్ఐ గోపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉండగా తెల్లవారు జామున గం,,5:50 నిమిషాలకు ఆదోని-నగరూరు ఆర్ఎస్ ఎల్ఏ మధ్య అప్లైన్ మధ్యలో మృతదేహాన్ని గుర్తించినట్లు మీడియాకు తెలియజేశారు. గూడ్స్ కిందపడి రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

వైఎస్ఆర్ పశు బీమాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కల్లూరు: ఎద్దులు, ఆవులు, పాడి గేదెలు సాగు చేసుకునే రైతులు వై ఎస్ ఆర్ పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఉలిందకొండ పశువైద్యాధికారి పి. దీప్తి రైతులకు సూచించారు. ఈమేరకు మండల పరిధిలోని ఉలిందకొండలో ఆమె రైతులకు వైఎస్ఆర్ పశు బీమా పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతువాటా రూ.400లు బీమా సొమ్ము చెల్లిస్తే మూడేళ్ల పాటు ఇన్సూరెన్స్ బీమా ఉంటుందని, ప్రమాదవశాత్తు పశువులు మృతి చెందితే రూ.30 వేల బీమా సొమ్ము వస్తుందని పేర్కొన్నారు. మూగజీవాలను పెంచి పోషించుకునే ప్రతిఒక్కరూ బీమా ప్రీమియం చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాదాపు 4 వేల మూగజీవాలు ఉలిందకొండ పరిధిలో ఉన్నాయని నిర్దేశించిన సమయంలో రైతులకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించి బీమా ప్రయోజనాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహనలు కల్పిస్తామని తెలిపారు. టిఎంఆర్ దాన 1300 రైతు చెల్లిస్తే రెండు క్వింటాల దానను అందజేయడం జరుగుతుందన్నారు. పసమర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలను అర్హులైన ప్రతిఒకరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర-ఆస్పరి : అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తంగరడోన గ్రామానికి చెందిన మతం మునిస్వామి తనుకున్న 9 ఎకరాల సాగు భూమిలో పంటలు పండించుకుని జీవనం చేస్తున్నాడని, పెట్టిన పెట్టుబడులు చేతికి రాక మతం మునిస్వామి తనకున్న పొలంలోనే వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం చాలా ఆవేదనకు గురి చేసిందన్నారు. ఆయన కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం మంగళవారం మేయర్, స్థాయి సంఘం చైర్మన్ బివై రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. కేఎంసీ మేయర్ ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో 18 అంశాలతో పాటు ఇతర అంశాలను అజెండా అంశాలు పొందుపరచగా, వాటిని చర్చించి అన్ని అంశాలను ఆమోదించినట్లు చైర్మన్ తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.3.44 కోట్ల అభివృద్ధి పనులు, ప్రజాఆరోగ్యానికి సంబంధించి పలు కార్యక్రమాలు, అదనపు కార్మికులను తాత్కాలికంగా వినియోగించుకునేందుకు, ఇతర కార్యక్రమాలకు రూ.కోటి, రెవెన్యూ విభాగానికి సంబంధించి వెంకటరమణ కాలనీ కేఎంసీ ఫ్రైడ్ ప్లాజాలో బ్లాకు ఒకటిలో 1 నుంచి 9 షాపులు కేటాయింపు, బ్లాక్-2లో 1నుండి 11 షాపులు బహిరంగ వేలం ద్వారా కేటాయించుటకు, బంగి అనంతయ్య మున్సిపల్ కాంప్లెక్స్ లోని 15వ షాపు లీజు పూర్తయినందున తిరిగి బహిరంగ వేలం ద్వారా మరొకరి కేటాయించుటకు తదితర అంశాలను చర్చించి ఆమోదించారు. సమావేశంలో కమిషనర్ ఏ. భార్గవ తేజ, సభ్యులు నగరూరు శ్రీనివాసరావు, సుదర్శనరెడ్డి, జీఎల్‌వి సుజాత, నాగలక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసరాతో మహిళలకు రుణ విముక్తి-ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పత్తికొండ:వైయస్సార్ ఆసరాతో మహిళలకు రుణ విముక్తి కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. 4వ విడత కింద పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు బాసటగా ఉంటూ లబ్ధిపొందిన 78.94 లక్షల లబ్దిదారులకు రూ. 6,394.83 కోట్లను నిధులను విడుదల చేశారు. మంగళవారం టిటిడి కళ్యాణ మండపంలో నాలుగో విడత ఆసరా క్రింద విడుదలైన 719 సంఘాలకు, 6994 సభ్యులకు 3.72 కోట్ల చెక్ ను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట ప్రకారం 2019 ఎన్నికల కంటే ముందు పొదుపు మహిళలకు రూ.25,571 కోట్ల అప్పును అధి కారంలోకి రాగానే 4 దఫాలుగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారంఆసరా నిలబడడం జరిగిందన్నారు.



మరిన్ని వార్తలు E-PAPERలో